# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది:10.06.2020(బుధవారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXXI/45/2020</u> <u>తేది:05.06.2020</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 32-40 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-29 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 34-39 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-30 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- నైరుతి ఋతుపవనాలు కేరళా తీరాన్ని జూన్ 1 వ తేదీన తాకాయి.
- ప్రస్తుత వర్షాలు ఋతుపవనాల వలన కురిసే వర్షాలు కానందున రైతులు వర్షాధార పంటలను విత్తుకోకూడదు. ఈ వర్షాలను ఆధారంగా చేసుకొని పంటలు విత్తుకోడానికి దుక్కులు చేసుకోవాలి.
- వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.
- నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోనికి ప్రవేశించిన తరువాత తేలిక పాటి నేలల్లో 50 నుంచి 60 మి.మీ. మరియు బరువు నేలలో 60 నుంచి 75 మి.మీ వర్షపాతం నమోదైన తరువాత లేదా నేల 15-20 సెం.మీ. లోతు తడిసిన తరువాతనే రైతులు వర్షాధార పంటలైన సోయాచిక్కుడు, జొన్న, కంది, పెసర, ప్రత్తి మొదలగు పంటలను విత్తుకోవాలి.
- నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు దీర్ఘకాలిక వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- వరి సాగు చేసే పొలాల్లో, తొలకరి వర్షాలను ఉపయోగించుకొని జనుము మరియు జీలుగను పచ్చి రొట్ట పైరుగా, ఆలస్యంగా నీరు విడుదలయ్యే ప్రాంతాలలో పెసరను పైరుగా లేనిచో పచ్చి రొట్టగా విత్తుకోవాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జూన్ నెలలో నారుమడి పోసుకోకూడదు.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు ఉధృతి పెరిగే సూచనలున్నాయి.  నివారణకు 0.4 గ్రా. ఫ్లుబెండమైడ్ లేదా 0.2 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం.  నివారణకు, 2 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 10.06.2020 (Till Wednesday morning)**

**BulletinNo.XXXI/45/2020** **Dt:05.06.2020**

During the last three days light to moderate rains occurred at many places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 32-40$^0$C and 21-29$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at few places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 34-39$^0$C and 22-30$^0$C respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- South west monsoon set in over Kerala on 1$^{st}$, June 2020.
- Don't take-up the sowing of rainfed crops by utilizing the present pre-monsoon showers in the State. By taking advantage of these rains land preparation may be taken up to enable for timely sowing of the rainfed crops.
- Procure and keep ready the seed, fertilizers and pesticides for timely sowing of rained crops.
- Take-Up sowing of rainfed crops like Soybean, Jowar, Redgram, Greengram, Cotton etc., only after receiving cumulative rainfall of 50-60 mm in light soils and 60-75 mm in heavy soils or the soil should be wet up to top 15-20 cm after start of South-West monsoon rains in the State.
- Farmers are advised to raise rice nurseries of long duration varieties wherever sufficient water is available.
- By taking advantage of the present rains, take-up sowing of Sunhemp and Dhaincha as in-situ green manure crop preceding rice. Sow Greengram as catch crop preceding rice depending on the availability of release of water.
- Don’t sow the paddy nurseries using Telangana Sona (RNR 15048) in the month of June.

**Vegetables**

- If the incidence of sucking pests is noticed in vegetables, control it by spraying Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Shoot & Fruit Borer in Brinjal. To control, spray Flubendiamide @ 0.4 g or Chlorantriniliprole @ 0.2ml per liter of water two times at weekly interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Tomato. Monitor the pest, if noticed control it by spraying Dimethoate @ 2 ml per liter of water.

**Principal Scientist (Agro)& Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**